# మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి డాక్టరేట్

**గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి ప్రధానం**

**మక్తల్ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు**

మక్తల్ అక్టోబర్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి ప్రఖ్యాత అమెరికా యూనివర్సిటీ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. పాండిచ్చేరి వేదికగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అధికారులు డాక్టరేట్ తోపాటు ప్రశంసా పత్రం అందజేశారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ అందించినట్లు యూనివర్సిటీ అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే కు డాక్టరేట్ అందించడంతో మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోయ రవికుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. స్థానిక మక్తల్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. అనంతరం మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందంజలో నిలిచే వాకిటి శ్రీహరి ఇప్పటికే ఎన్నోసార్లు తన సేవా తత్పరతతో ముందంజలో నిలిచారని అన్నారు. నియోజకవర్గ ప్రజలే కాకుండా.. రహదారులపై ఎవరికి ఎలాంటి చిన్న ఆపద కలిగినా తాను ఉన్నానంటూ భరోసా కల్పించి .. వారికి చేయూత కల్పించే దిశగా చేపట్టిన సేవా కార్యక్రమాలు అద్భుతం అని కొనియాడారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఇప్పటికే రెడ్ క్రాస్ కు దాదాపుగా 34సార్లు పైగా రక్తదానం చేశారని తెలిపారు. గత పదేళ్ళుగా నియోజకవర్గ పరిధిలో ఎవరు చనిపోయినా అంత్యక్రియల ఖర్చు అందిస్తున్నారని అన్నారు. మఖ్తల్ నియోజకవర్గ పరిధిలో చనిపోయిన వారి బాడీల కోసం ఫ్రీజర్ లను ఉచితంగా అందిస్తున్నారని గుర్తు చేశారు. ఆసుపత్రిలో ఉన్న వారికి భరోసా కల్పించడంలో గానీ.. అన్ని విధాలుగా ముందంజలో ఉన్నారని.. ఇలాంటి వారికి గౌరవ డాక్టరేట్ చాలా చిన్నదని.. భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు వాకిటి శ్రీహరి గారికి దక్కాలని మనసారా ఆకాంక్షించారు. కార్యక్రమంలో కట్ట సురేష్ కుమార్ గుప్తా, బి.గణేష్ కుమార్, వల్లంపల్లి లక్ష్మణ్, గొల్లపల్లి నారాయణ , చెన్నయ్య సాగర్ ,ఏ. రవికుమార్, మందుల నరేందర్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్, కున్సీ నాగేందర్ , కావలి తాయప్ప ,వాకిటి శ్యామ్, గద్వాల్ రవి, కావలి ఆంజనేయులు, అబ్దుల్ రెహమాన్, మహమ్మద్ నూరుద్దీన్, ఫయాజ్, ఉస్మాముద్దీన్, పెద్దింటి మల్లేష్ ,బహదూర్, మెకానిక్ రాము ,దండు వెంకట్ రెడ్డి , బోయ నరసింహ ,మంజూరు ఇలాహి,అఫ్రోజ్, పీర్ పాషా, రత్న కుమార్ ,బండారి శేఖర్, ఆనంపల్లి రమేష్, శేఖర్, నర్సింలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.





## బెల్లంపల్లి కూరగాయల మార్కెట్‌కు గుండా మల్లేష్ పేరు పెట్టాలి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 19 2024 (వాయిస్ టుడే) : శనివారం ఏఐవైఎఫ్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్ ఎన్టిపిసి టౌన్షిప్ జ్యోతిభవన్లో షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ నీ మర్యాదపూర్వకంగా కలిసి బెల్లంపల్లి పట్టణంలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ సముదాయానికి సిపిఐ ఎక్స్ ఎమ్మెల్యే స్వర్గీయ గుండా మల్లేష్ నామకరణం చేయడం సముచితమని ఎందుకంటే కూరగాయల మార్కెట్ కాలిపోయినప్పుడు గుండా మల్లేష్ తన సొంత ఖర్చులతో కూరగాయల మార్కెట్ నిర్వాసితులకు షెడ్లు వేయించి ఆ మార్కెట్ని పునః ప్రారంభించరు. మార్కెట్ నిర్వాసితులకు ఎలాంటి కష్టం వచ్చినా నేనున్నాను అని నిలబడ్డ మహనీయులు గుండా మల్లేష్ అని తెలియజేసరు. కూరగాయల మార్కెట్ సముదాయానికి గుండా మల్లేష్ పేరు పెట్టడం సమంజసమేనని షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్ సానుకూలంగా స్పందించి దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి గుండా మల్లేష్ పేరు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## రిటైర్డ్ ఆర్టీసీ డ్రైవర్ ఎల్లప్ప కుటుంబాన్ని పరామర్శించిన 8వ వార్డు కౌన్సిలర్ ముఖ్యర్ల మల్లేష్ యాదవ్

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదాద్రి మున్సిపల్ 8వ వార్డు కౌన్సిలర్ ఫ్రెండ్స్ రాజీవ్ యూత్ అధ్యక్షులు ముఖ్యర్ల మల్లేష్ యాదవ్ 8వ వార్డుకు చెందిన శ్రీరామ్ నగర్ వాసి రిటైడ్ ఆర్టీసీ డ్రైవర్ ఎల్లప్ప అకాలమరణంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యాదగిరిగుట్ట పట్టణ ఉపాధ్యక్షులు ముఖ్యర్ల వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

## నిడదవోలులో 184.74 కోట్లతో ఆర్ఓబి బ్రిడ్జి నిర్మాణం

**రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందులు దుర్గేష్**

**వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పనులు పూర్తి**



నిడదవోలు, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): నిడదవోలులో 184.74 కోట్ల రూపాయలతో ఆర్ఓబి బ్రిడ్జి ని నిర్మిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి పూర్తి కానున్నట్లు మంత్రి వెల్లడించారు. శనివారం నిడదవో లులో నిర్మించే ఆర్ఓబి బ్రిడ్జిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మా ట్లాడుతూ 2025 డిసెంబర్ నా టికి నిర్మాణ పనులు వేగవం తంగా పూర్తిచేసే విధంగా చర్య లు తీసుకుంటున్నామని తెలి పారు. ప్రస్తుతం 20 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని, 80 శాతం పనులు ఇంకా పూర్తి చేయాల్సి ఉందన్నారు. కెనాల్ నుండి రైతుల కు సాగు నీరు అందించడం వల్ల నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు, రోడ్లు భవనాల శాఖ అధికారులు, రైతులు నవంబర్ మొదటి వారంలో ఒక సమావేశం ఏర్పా టు చేసుకొని నీటిని ఎప్పుడు నిలుపుదల చేయాలో నిర్ణయిం చుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. నీటిని నిలుపదల చేసిన తరువాత ఆర్ఓ బి నిర్మాణ పనులు మొదలు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆర్ ఓబి నిర్మాణ పనులు పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటా మని తెలిపారు. 20 సెంట్లు భూమి ఇంకా భూసేకరణ చే యవలసి ఉందని, రైతులు భూములు ఇవ్వడానికి సుము ఖంగానే ఉన్నారని తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో నిబం ధనల మేరకు 2025 డిసెంబర్ నాటికి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. వ్యాపారస్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేస్తా మని తెలిపారు. కార్యక్రమంలో రోడ్లు భవ నాలు శాఖ ఈ ఈ, జి రూప్ కుమార్, డి ఈ బి వి. రమణ, ఏ ఈ ఎం శ్రీనివాస్ విజయ్, స్థానిక కౌన్సిలర్, నిడదవోలు పట్టణ టిడిపి అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, పట్ట ణ జనసేన అధ్యక్షుడు రంగా రమేష్, బిజెపి పట్టణ అధ్య క్షులు నీలం రామారావు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధిగ్రస్థులకు రక్తదాన శిబిరాలు నిర్వహించాలి



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి అక్టోబర్ 19 2024 (వాయిస్ టుడే) : తలసేమియా వ్యాధిగ్రస్థుల కోసం బెల్లంపల్లిలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ నెల 21న పోలీసు అమరుల ప్రాణత్యాగాల సంస్కరణలో భాగంగా ఫ్లాగ్ డే పురస్కరించుకొని 10రోజుల వారోత్సవాలలో భాగంగా బెల్లంపల్లి సబ్ డివిజన్ పరిధిలో మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు.



## ఘనంగా మహేందర్ జన్మదిన వేడుకలు

మహబూబ్ నగర్ జిల్లా అక్టోబర్ 19 (దేవరకద్ర ) మదనాపురం మండలం కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ మహేందర్ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,అనంతరం,కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,వడ్డే కృష్ణ,మహా దేవన్ గౌడ్,మార్కెట్ డైరెక్టర్ విజయ్,శ్రీధర్ రెడ్డి,తోకల రవి,వడ్డే బాలస్వామి,మన్నెంకొండ,రవీందర్ రెడ్డి, మనీ వర్ధన్ రెడ్డి,రాములు,కుర్మన్న, సత్యనారాయణ,మహేందర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

మందమర్రి అక్టోబర్ 19 (వాయిస్ టుడే) పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చెన్నూరు నియోజకవర్గంలో అభివృద్ధికి నోచుకోలేదన్నారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శనివారం మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో 2 కోట్ల 80 లక్షల సీపీఆర్ నిధులతో సిసి రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులకు శంకస్థాపన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు. మందమర్రి లో సిసి రోడ్లు, డ్రైనేజీ పూర్తిస్థాయిలో నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. ఇంటింటికి తాగునీరు సౌకర్యం కల్పించేందుకు అమృత స్కీం కింద 30 కోట్ల నిధులు తీసుకువస్తామన్నారు. గతంలో మందమర్రి బెల్లంపల్లి మున్సిపాలిటీలకు గోదావరి తాగునీరును అందించేందుకు 24 కోట్లతో కాకా వెంకటస్వామి శాశ్వత పథకం తీసుకువచ్చారు. విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా టాంకర్లతో మందమర్రిలో తాగునీరు అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఐఎఫ్ టీయూ విలీన సభను జయప్రదం చేయండి

మక్తల్ అక్టోబర్ 19వాయిస్ టుడే ప్రతినిధి: హైద్రాబాద్ లో జరిగే విలీన సభ జయప్రదం చేయాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు యస్ కిరణ్ కోరారు . మక్తల్ పట్టణంలో ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్స్ యూనియన్ కమిటీ సమావేశం లో ఐ ఎఫ్ టి యు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్ మాట్లాడుతూ కార్మికుల న్యాయబద్దమైన డిమాండ్ల కోసం గళమెత్తాలని అన్నారు. హైదరాబాద్ లో జరిగే. సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఈసరి రమేష్ , గోవిందు , రాఘు , అనిల్ , రవి , భాస్కర్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంను సన్మానించిన సిపిఐ నాయకులు



వాయిస్ టుడే ప్రతినిధి(హుస్నాబాద్ నియోజకవర్గం ) 19:కరీంనగర్ జిల్లా కొత్తపల్లిరాజీవ్ రహదారి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్ల విస్తరణకు రూ. 77.20 కోట్లు మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ని హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలసి సన్మానిచిన సిద్దిపేటజిల్లా సిపిఐ కార్యదర్శి మంద పవన్ ,కరీంనగర్ సిరిసిల్ల జిల్లాల కార్యదర్శులు,మర్రి వెంకటస్వామి యం. వేణు వారితో పాటు సిపిఐ నాయకులు పాల్గొని మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## దిశా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్ష సమావేశం




(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 19) శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ కమిటీ) సమావేశం భద్రాద్రి కొత్తగూడెం ఐ టి ఓ సి కార్యాలయం మీటింగ్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో (దిశా) చైర్మన్ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అయితే డిఎపిఓ రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు ,పాయం వెంకటేశ్వర్లు ,మాలోత్ రాందాస్ ,జారే ఆదినారాయణ, దిశ కమిటీ సభ్యులు జిల్లా అధికారులు పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని అభివృద్ధి పథకాల పై అధికారులతో సమీక్ష జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 19 ) కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేసిన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మరియు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్,అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ మరియు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తో కలిసి పంపిణీ చేశారు. శనివారం ఇల్లందు క్రాస్ రోడ్ లోగల సింగరేణి గెస్ట్ హౌస్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గౌడ్ అన్నలకు రక్షణ కవచాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గీత కార్మికుల రక్షణకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడ్ అన్నలకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. గౌడ్ అన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్లు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వలన చాలామంది మరణానికి, శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రభుత్వం గౌడ్ అన్నల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సాధించి వారికోసం ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించి దానిని గౌడ్ అన్నల కులదైవం అయినటువంటి కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకం ద్వారా అందరికీ ఆ కిట్లను అందజేస్తుంద న్నారు. దీనిలో భాగంగా గీత కార్మికులకు దశలవారుగా శిక్షణ ఇచ్చి, అందరికీ అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూరక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్లపైకి వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్లుగీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని, ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో గీత కార్మికుల రక్షణ కోసం కాటమయ్య రక్షణ కవచాలు కంపెనీ కార్యక్రమం చేపట్టడంచాలా సంతోషం కరమని అన్నారు.జిల్లా లో ని రెండు పార్లమెంట్ నియోజకవర్గలా ఖమ్మం, భద్రాచలం పరిధిలో ఈరోజు 83 మందికి కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ చేపడుతున్నామన్నారు. గీత కార్మికులకు రక్షణ కోసంకోసం ప్రభుత్వం 12,000 ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.